## 1. మాడ్యూల్ మరియు దాని యొక్క వివరాలు

| మాడ్యూల్ | |
|---|---|
| విషయం పేరు | ఆర్థికశాస్త్రం |
| కోర్సు పేరు | ఆర్థికశాస్త్రం 01 (పదవ తరగతి, సెమిస్టర్ - 1) |
| మాడ్యూల్ పేరు / శీర్షిక | మానవ మూలధన నిర్మాణం - పార్ట్ 2 |
| మాడ్యూల్ ఐడి | keec_10501 |
| ముందస్తు అవసరాలు | మానవ మరియు ఆర్థిక వృద్ధి గురించి జ్ఞానం |
| లక్ష్యాలు | ఈ పాఠం ద్వారా వెళ్ళిన తరువాత, అభ్యాసకులు చేయగలుగుతారు కింది వాటిని అర్థం చేసుకోండి:<br>• రాజధాని మానవ మూలధనం యొక్క అర్థం, మానవ వనరుల అభివృద్ధి మరియు ఆర్థిక వృద్ధి.<br>• రాజధాని మానవ మూలధన నిర్మాణం యొక్క మూలాలు.<br>• రాజధాని మానవ మూలధన నిర్మాణం యొక్క ప్రాముఖ్యత. |
| కీలకపదాలు | మానవ మూలధనం, భౌతిక మూలధనం, మానవ అభివృద్ధి, ఆర్థిక వృద్ధి |

## 2. Development Team

| Role | Name | Affiliation |
|---|---|---|
| National MOOC Coordinator (NMC) | Prof. Amarendra P. Behera | CIET, NCERT, New Delhi |
| Program Coordinator | Dr. Mohd. Mamur Ali | CIET, NCERT, New Delhi |
| Course Coordinator (CC) / PI | Prof. Neeraja Rashmi | DESS, NCERT, New Delhi |
| Subject Matter Expert (SME) | Mr. Puneet Arora | Tagore School, Maya Puri, New Delhi |
| Review Team | Dr. Meera Malhan<br>Dr. Bharat Bhushan | DCAC, University of Delhi<br>Shyam Lal College, University of Delhi |
| Translator | M. Rajendra Kumar | PGT Economics<br>TS Model School and Jr. College, Kethepally Nalgonda, Telangana-508211 |

**విషయ సూచిక**

ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తరువాత, అభ్యాసకులు అర్థం చేసుకోగలుగుతారు

1. పరిచయం
2. మానవ మూలధనం యొక్క భావన
3. మానవ మూలధన నిర్మాణం యొక్క మూలాలు
4. భౌతిక మూలధనం మరియు మానవ మూలధనం
5. మానవ మూలధనం మరియు మానవ అభివృద్ధి
6. మానవ మూలధనం మరియు ఆర్థిక వృద్ధి
7. మానవ మూలధన నిర్మాణం యొక్క ప్రాముఖ్యత.
8. తీర్మానం

**పరిచయ**

ప్రత ఆర్థిక వ్యవస్థలో ఎలాంటి మినహాయింపులు లేకుండా మంచి ఆర్థిక వృద్ధిని సాధించడం అనేది ఆర్థిక నిపుణుల లక్ష్యం.
ఆర్థిక వ్యవస్థలో అత్యంత అద్భుత ఆర్థిక వృద్ధి సాధించిన వ్యవస్థలు ఉన్నాయి మరియు వెనుకబడిన వ్యవస్థలు ఉన్నాయి ఇక్కడ సహజంగా వచ్చే ప్రశ్న ఏంటంటే ఈ ఆర్థిక వ్యవస్థలలో పనితీరు కు గల తేడాలు ఏమిటి? ఈ ప్రశ్నకు అర్థశాస్త్రంలో వివిధ రకాలైన వివరణలు ఉన్నాయి ఇందులో ముఖ్యమైన వివరణ మానవ వనరుల పెట్టుబడి విద్య కేవలం ఉన్నతంగా సంపాదించే సామర్థ్యం పెంచడం మాత్రమే కాకుండా ఉన్నతమైన విలువలను పెంపొందిస్తుంది విద్య ఒక వ్యక్తికి ఉన్నత సామాజిక స్థితిని మరియుఆత్మగౌరవాన్ని కల్పిస్తూ జీవితంలో ఉత్తమమైన అవకాశాలను కల్పిస్తుంది.

సమాజంలో జరిగే మార్పులను అర్థం చేసుకోవడానికి మరియు నూతన ఆవిష్కరణలను ప్రేరేపించడానికి విద్య మానవులను సన్నద్ధం చేస్తుంది. విద్యావంతులైన మరియు బాగా శిక్షణ పొందిన వ్యక్తి యొక్క సామర్థ్య స్థాయి, పనిసామర్థ్యం మరియు నైపుణ్యాలు సాధారణంగా శిక్షణ లేని లేదా చదువురాని వ్యక్తి కంటే ఉన్నతమైనవిగా పరిగణించబడతాయి. అందువల్ల, విద్య మరియు శిక్షణ ప్రజల పని సామర్థ్యాన్ని పరిమాణాత్మకంగా మరియు గుణాత్మకంగా పెంచుతాయని స్పష్టమవుతుంది అందువల్ల విద్య మరియు శిక్షణ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుతాయి మరియు వైయక్తిక ఆదాయాన్ని పెంచుతూ ఆర్థిక వ్యవస్థలో జాతీయాదాయానికి తమ సహకారాన్ని అందేలా చేస్తుంది. అందువల్ల, ఒక దేశంలో విద్యా అవకాశాలను విస్తరించడం ద్వారా అభివృద్ధి ప్రక్రియను వేగవంతం అవుతుంది

**మానవ వనరుల పెట్టుబడి భావన**

ఒక దేశ ఆర్థిక వ్యవస్థ భూమి వంటి భౌతిక వనరులను ఎలాగైతే కర్మాగారాలుగా వ్యవసాయ క్షేత్రాలుగా మరియు ఉత్పాదక సంస్థలుగా మారుస్తాయో అలాగే మానవ వనరులు

అయినటువంటి విద్యార్థులు మానవ వనరుల మూలధనం అయినటువంటి ఇంజనీర్లుగా ఉపాధ్యాయులు మరియు వైద్యులతో మార్చగలదు. సమాజానికి మంచి శిక్షణ మరియు అర్హత కలిగిన మానవ వనరుల మూలధనం ఎంతో అవసరం.  ఈ విధంగా ఆర్థిక వృద్ధికి ముందస్తుగా మానవ వనరుల మూలధనం ఎంతైనా అవసరం. మానవ మూలధనం సరైన అర్థం ఏమిటి? దీనిని ఒక ప్రత్యేకమైన మూలధనంగాచూడవచ్చు ఈ విధంగా" ఒక ఆర్థిక వ్యవస్థలో శ్రామికశక్తి కి కావాల్సిన నైపుణ్యత మరియు విజ్ఞాన సముపార్జన ఆవశ్యకతను మానవ మూలధనం తెలియజేస్తుంది ఇది ఇది కేవలం మంచి పాఠశాల విద్య  మరియు శిక్షణ ద్వారా లభిస్తుంది.

## మానవ మూలధన ఏర్పాటు యొక్క మూలాలు

మానవ మూలధనం అనేది సామర్థ్యంతో జతకూడి ఉన్నది ఇది పాఠశాలలో మరియు ఇంటిలో కొనసాగే నియత అనియత విద్య ద్వారా అభివృద్ధి చెందుతుంది. కార్మిక మార్కెట్లో ఆరోగ్య మరియు పోషణ స్థాయిలు అభివృద్ధి మరియు చైతన్యం చెందుతుంది. మానవ మూలధన అభివృద్ధికి అనేక మార్గాలు ఉన్నాయి.

విద్యలో పెట్టుబడి మానవ మూలధన అభివృద్ధి కొరకు ఒక ముఖ్యమైన వనరుగా భావిస్తారు మరి కన్ని వనరులు అయినటువంటి ఆరోగ్యంపై పెట్టుబడి వృత్యంతర శిక్షణ గ్రామీణ అభివృద్ధి వలసలపై ఖర్చులు సమాచారం మరియు ప్రసారాలు మొదలైనవి ఉన్నాయి.

## మానవ మూలధనం యొక్క మూలాలు క్రింద చర్చించబడ్డాయి

**విద్యపై ఖర్చు**:  ఒక దేశంలో శ్రామిక ఉత్పాదక శక్తిని పెంచడం మరియు విస్తరించడానికి విద్యపై ఖర్చు (ముఖ్యమైన సూచిక లలో ఇది ఒకటి) ముఖ్యమైన మార్గం. విద్యలో పెట్టుబడి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఇది విజ్ఞానము మరియు నైపుణ్యం చేకూర్చడం ద్వారా శ్రామిక ఉత్పాదక శక్తి  సృష్టించడంలో సహాయపడుతుంది ఇది ఉపాధ్యాయులు, కార్మికులు, తయారీదారులు మొదలైన వారికి ఉపాధి మరియు ఆదాయ అవకాశాలను కల్పించడంలో తోడ్పడుతుంది. ఇది వ్యక్తులకు ప్రాథమిక నైపుణ్యాన్ని అందిస్తుంది మరియు నూతన వైఖరులను ప్రోత్సహిస్తుంది. ఇది అందరికీ సమానమైన అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి సాధించడం ఎంతో.ఉపయోగపడుతుంది ఒక జాతిలో న్యాయమైన అభివృద్ధి వేగవంతం కావడానికి విద్య యొక్క విస్తరణ ఆవశ్యకతను ఆర్థికవేత్తలు గుర్తించారు  విద్యపై వ్యక్తులు పెట్టే ఖర్చు మూలధన వస్తువుల కోసం కంపెనీలలోపెట్టే ఖర్చు లాంటిదే వ్యక్తులు భవిష్యత్తులో ఆదాయం కొరకు మరియు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి విద్యలో పెట్టుబడి పెడతారు.ఇది జీవితంలో మంచి

ఎంపిక చేసుకోవడానికి అవకాశాలను విస్తృతం చేస్తుంది. నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వార ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఇది ఉపయోగపడుతుంది.

**ఆరోగ్యంపై వ్యయం**

మానవ మూలధనం పెట్టుబడికి మరో ప్రధాన వనరు ఆరోగ్యంపై వ్యయం.ఇది ఆరోగ్యకరమైన శ్రమ శక్తిని పెంచుతుంది తద్వారా మానవ మూలధన గుణాత్మక పెరుగుదలకు దారితీస్తుంది
అనారోగ్య మరియు పోషకాహార లోపం మానవ శ్రమశక్తి నాణ్యతపై ప్రతికూలంగా ప్రభావితం చూపుతుంది. “సౌండ్ ది మైండ్ రెసిడెన్స్ ఇం ది సౌండ్ బాడీ” పాత సామెత.ఆరోగ్యం పై వ్యయం ఒక వ్యక్తి సామర్థ్యాన్ని మరియు ఉత్పాదకతను పెంచుతుంది అభివృద్ధి చెందని దేశాలలో చాలామంది పేద ప్రజలు పౌష్టికాహార లోపాలతో కనీస జీవన స్థాయి కంటే దిగువన జీవిస్తున్నారు ఒక శ్రామికుడు సరి అయిన వైద్య సదుపాయాలు లేక అనారోగ్యంతో పనికి దూరం అయితే అది ఉత్పాదకత తగ్గుదలకు దారి తీస్తుంది అందువల్ల ఉత్పాదక శక్తిని తయారుచేయడానికి మరియు నిర్వహణకు మరియు ప్రజల జీవన స్థాయి ప్రమాణాలను మెరుగుపరచడానికి ఆరోగ్యంపై వ్యయము ఎంతైనా అవసరం. ప్రజలకు తగినంత ఆహారం మరియు సరైన పోషణ దానితోపాటు తగిన ఆరోగ్య మరియు పారిశుద్ధ్య సౌకర్యాలు మానవ పెట్టుబడి లో గుణాత్మక మార్పులకు దారి తస్తుంది.ఆసుపత్రులలో పైత్య సౌకర్యాలతోపాటు మరింత మెరుగైన వ్యవస్థీకృత సౌకర్యాలు మరియు మానవశక్తి ఎంతైనా అవసరం.

**పేదలు మరియు అణగారిన వ్యక్తులకు ఉచిత వైద్య సౌకర్యాలు అవసరం.**

i. నివారణ మందులు ఉదా. టీకా;
ii. స్వస్థత చేకూర్చే మందులు ఉదా. అనారోగ్య సమయంలో వైద్య సదుపాయం
iii. సామాజిక వైద్యం అనగా ఆరోగ్య సౌకర్యాల విస్తరణ అక్షరాస్యత మరియు అవగాహన
iv. స్వచ్ఛమైన తాగునీరు అందించడం
v. మంచి పారిశుద్ధ్య సౌకర్యాలు

భారతదేశంలో సాధారణ ఆరోగ్య ప్రమాణాలు చాలా తక్కువ.

ఇది దేశంలో లో అత్యధికంగా ఉన్న అనారోగ్య పరిస్థితులను ప్రతిబింబిస్తుంది
ఇది ప్రతిరోజు సరైన భోజనం లభించని పేదరికంలో ఉన్న ప్రజలకు సంబంధించినది.

ఆసుపత్రులు చాలా దూరంగా మరియు వైద్య సంరక్షణ వీరికి అందుబాటులో లేదు

## ఉద్యోగ అంతర్గత శిక్షణ

ఇంతకు ముందు చెప్పినట్టుగా భౌతిక మూలధనం యొక్క ఉత్పాదకత మానవ మూలధన అభివృద్ధితో గణనీయంగా మెరుగుపడింది.ఈ కారణంగా చాలా సంస్థలు కార్మికులకు ఉద్యోగంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇలాంటి శిక్షణా కార్యక్రమాల వలన ఎక్కువ ఖర్చు లేకుండా వేగంగా శిక్షణ అందించే ప్రయోజనం కలదు. వీటివలన కార్మికులలో నైపుణ్యం మరియు సామర్థ్యం పెరిగి తద్వారా ఉత్పత్తి మరియు ఉత్పాదకత లో పెరుగుదల కనిపిస్తుంది. ఉద్యోగ శిక్షణ వివిధ రూపాలలో ఉండవచ్చు నైపుణ్యం కలిగిన కార్మికుడి పర్యవేక్షణలో కార్మికులకు సంస్థలోనే శిక్షణ ఇవ్వవచ్చు లేదా ఇతర ప్రాంతాలకు శిక్షణ కొరకు పంపవచ్చు. ఇలాంటి శిక్షణ వలన తక్కువ ఖర్చుతో వేగంగా శిక్షణ అందించే ప్రయోజనం ఉంటుంది.ఒక నిర్దిష్ట యంత్రాలపై పని చేయడానికి కావలసిన సామర్థ్యాలను ఈ ఉద్యోగ శిక్షణ కార్యక్రమాల ద్వారా నేర్చుకోవచ్చు ఇలాంటి శిక్షణా కార్యక్రమాల వలన కార్మికులలో నైపుణ్యము మరియు సామర్థ్యాలు పెరిగి తద్వారా ఉత్పత్తి ఉత్పాదకత లో పెరుగుదల కనపడుతుంది ఉద్యోగ శిక్షణ కార్యక్రమం తర్వాత ఒక సంస్థ కార్మికులను ఒక నిర్దిష్ట కాల వ్యవధి లో. పని చేయించి తద్వారా శిక్షణ ప్రయోజనాలను మెరుగైన ఉత్పాదకత ద్వారా సాధిస్తుంది. ఇది మానవ మూలధన పెట్టుబడి కి మూలం, అటువంటి శిక్షణకు అయిన ఖర్చు కంటే ఎక్కువ తిరిగి మెరుగైన కార్మిక ఉత్పాదక రూపంలో సాధించవచ్చు

## గ్రామీణ అభివృద్ధి పై వ్యయం

గ్రామీణ అభివృద్ధికి విద్య వివిధ మార్గాలలో గణనీయంగా దోహదపడుతుంది. ఇది వారి అవధులను విస్తృతం చేస్తూ వారిలోని మూఢనమ్మకాలను అధిగమిస్తుంది. ఒకవేళ రైతులు విద్యావంతులైతే నూతన వ్యవసాయ పద్ధతులు మరియు నైపుణ్యాలను సులభంగా స్వీకరిస్తారు. మిగులు శ్రామిక శక్తి కలిగిన భారతదేశం లాంటి ఆర్థిక వ్యవస్థలలో విద్య ద్వారా గ్రామీణ ప్రజలు నైపుణ్యాలు నేర్చుకుని కుటీర పరిశ్రమలు నెలకొల్పి స్వయం ఉపాధి పొందవచ్చు, తద్వారా ఋతుకాల సంబంధమైన నిరుద్యోగిత సమస్యను సాధించవచ్చు వలసలపై వ్యయం : ఉద్యోగాలు మరియు అధిక వేతనాలు కొరకు ప్రజలు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వలస వెళతారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ అ ప్రజలు పట్టణ ప్రాంతానికి ఉద్యోగాన్వేషణలో వలస వెళతారు. సాంకేతిక పరిజ్ఞానం అర్హత కలిగిన వ్యక్తులు (ఇంజినీరు, వైద్యులు) ఇతర దేశాలకు వలస వెళ్తారు ఎందుకంటే ఆ దేశాలలో వీరికి అత్యుత్తమైన వేతనాలు లభిస్తాయి వలసల వలన రెండు రకాల ఖర్చులు ఉంటాయి, ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి రవాణా ఖర్చులు మరియు వలస ప్రాంతాల్లో అధిక జీవన వ్యయం ఉంటుంది.వలసలపై పెట్టుబడి మానవ మూలధన తయారీలో లో ఒక వనరు ఎలాగంటే ఇది వలసల వలన పెట్టిన ఖర్చు కంటే వలస ప్రాంతంలో ఆదాయం ఎక్కువ. వలస ప్రాంతంలో మెరుగైన ఆదాయం వల్ల ఖర్చు తగ్గుతుంది అందువలన ఇది కూడా మానవ పెట్టుబడిలో ఒక వనరు.

## సమాచార మరియు ప్రసారాలపై ఖర్చు

శ్రామిక మార్కెట్ సమాచారం మరియు ఇతర మార్కెట్ సమాచారం తెలుసుకోవడానికి ఖర్చులు అవుతాయి. సమాచార మరియు ప్రసార ల సాంకేతికత పై చేసిన ఖర్చు మరియు ఆ సాంకేతికతను మారుమూల ప్రాంతాల్లో నెలకొల్పడానికి అయ్యే ఖర్చు ఇందులో ఉంటాయి. ఉదాహరణకు ప్రజలు వివిధ సంస్థలలో వివిధ రకాలైన ఉద్యోగాలలో జీతభత్యాల గురించి తెలుసుకోవాలనుకుంటారు. అలాగే తాము శిక్షణ పొందాలి అనుకుంటున్నా విద్యా సంస్థల యొక్క వివరాలు మరియు ఏ రకమైన శిక్షణ ఇస్తున్నారు మరియు ఖర్చు ఈ రకంగా ఉంటుంది? మానవ మూలధనంలో పెట్టుబడులకు సంబంధించి హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడానికి సమాచారం అవసరం. మరియు మానవ పెట్టుబడి సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సమాచార సాంకేతికత అవసరం.

## భౌతిక మూలధనం మరియు మానవ మూలధనం

భౌతిక మూలధనం అంటే ఉత్పత్తిలో కొంత భాగాన్ని మరింత ఉత్పత్తికి ఉపయోగిస్తారు. భౌతికం మూలధనాని కి జీవితకాలం అనేది ఉంటుంది అంటే కొన్ని సంవత్సరాల తర్వాత సమయం గడిచే కొద్దీ దాని విలువ తెలుస్తుంది. దాని అవసరం ఆర్థిక వృద్ధి రేటు పై ఆధారపడి ఉంటుంది. ఇది ఒక స్పష్టమైన పెట్టుబడి. కొన్ని వాణిజ్య పరిమితులు మినహా భౌతిక మూలధనం వివిధ దేశాల మధ్య చరత్వం కలిగి ఉంటుంది. భౌతిక మూలధనంలో పెట్టుబడులపై రాబడి ఎంతుంటుందో లెక్కించే జ్ఞానం మరియు  హేతుబద్ధంగా దేనిలో పెట్టుబడి పెట్టాలో  నిర్ణయం వ్యవస్థాపకుని ఉంటుంది. మరోవైపు మానవ పెట్టుబడి అనేది వ్యక్తి లో ఉన్న నైపుణ్యం సామర్థ్యం విద్య మరియు జ్ఞానాన్ని సూచిస్తుంది. భౌతిక పెట్టుబడిని సమర్థవంతంగా ఉపయోగించడానికి మానవ మూలధనం ఎంతైనా అవసరం.

ఎక్కువ మానవ మూలధనాన్ని ఉత్పత్తి చేయడానికి మానవ మూలధనంలో పెట్టుబడులు పెట్టవలసిన అవసరం ఉంది, సమాజంలో ప్రొఫెసర్లు మరియు ఇతర నిపుణులుగా తమను తాము విద్యావంతులుగా మరియు తగిన శిక్షణ పొందిన రూపంలో  మానవ మూలధనం ఉంది. మరో మాటలో చెప్పాలంటే భవిష్యత్తులో ఇంకొక మానవ మూలధనం కొరకు మనకు మంచి మానవ మూలధనం కావాలి (ఆర్కిటెక్చర్, వైద్యులు, ఇంజనీర్లు, మొదలైనవారు). రెండు పెట్టుబడుల నుండి ప్రయోజనాల స్వభావం భిన్నంగా ఉంటుంది. మానవ మూలధనం ప్రయోజనం యజమానికి మాత్రమే కాకుండా పూర్తి సమాజానికి కూడా చెందుతుంది. ఇది వ్యక్తిగత మరియు సామాజిక ప్రయోజనాలను చేకూర్చుతుంది. దీనిని బాహ్య ప్రయోజనం అంటారు.ఉదాహరణకు, విద్యావంతుడైన వ్యక్తి దేశ సామాజిక ఆర్థిక అభివృద్ధికి సమర్థవంతంగా దోహద పడతాడు. మరోవైపు, భౌతిక మూలధనం వ్యక్తిగత ప్రయోజనాన్ని మాత్రమే సృష్టిస్తుంది.ఉదాహరణకు, మూలధన వస్తువుల నుండి వచ్చే

లాభం దాని ద్వారా ఉత్పత్తి చేయబడిన ఉత్పత్తి మరియు సేవలకు ధర చెల్లించి వారికి చెందుతుంది.

## మానవ మూలధనం మరియు మానవ అభివృద్ధి

కార్మిక ఉత్పాదకతను పెంచే సాధారణంగా మానవ మూలధన విద్య మరియు ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. మానవాభివృద్ధి విద్య మరియు ఆరోగ్యం మానవ శ్రేయస్సుకు సమగ్రంగా ఉందని ఆలోచనపై ఆధారపడి ఉంటుంది ఎందుకంటే ప్రజలు చదవడానికి మరియు రాయగల సామర్థ్యం మరియు సుదీర్ఘమైన ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలరు సామర్థ్యం ఉన్నప్పుడే వారు విలువగల ఎంపికలు చేసుకోగలుగుతారు. మానవ మూలధనం మానవులను ఒక అంతిమ ఉత్పత్తి లాగా చూస్తుంది. ఈ రకంగా, వస్తువులు మరియు సేవలు ఉత్పత్తిని పెంచకపోతే విద్య మరియు ఆరోగ్యం లో ఏదైనా పెట్టుబడి ఫలించదు. మరొకవైపు, మానవ అభివృద్ధి పదంలో మానవులు తాము ఉండాలని కోరుకుంటారు. విద్య మరియు వైద్యంలో పెట్టుబడుల ద్వారా మానవ సంక్షేమాన్ని పెంచాలి.ఈ పెట్టుబడుల ద్వారా అధిక కార్మిక ఉత్పాదక సాధించకున్నను పెట్టుబడులు పెట్టాలి . అర్థవంతమైన జీవితాన్ని గడపడానికి మరియు హేతుబద్ధమైన ఎంపికలు చేయడానికి విద్యావంతులు మరియు ఆరోగ్యవంతులు కావాలి. అందువల్ల కార్మిక ఉత్పాదకత సంబంధం లేకున్నా ప్రజల శ్రేయస్సు కోసం ప్రాథమిక విద్య మరియు ప్రాథమిక ఆరోగ్యం అనేవి ముఖ్యమైనవి.

## మానవ మూలధనం మరియు ఆర్థిక వృద్ధి

ఒక అక్షరాస్య డైన శ్రామికుని నైపుణ్యాల కంటే నిరక్షరాస్యులైన శ్రామిక నైపుణ్యాలు తక్కువ అని మనకు తెలుసు. అలాగే నైపుణ్యం కలిగిన శ్రామికుని ఆదాయం కంటే నైపుణ్యం లేని శ్రామికుని ఆదాయం తక్కువ. ఒక దేశం నిజ జాతీయాదాయంలో సుస్థిరమైన పెరుగుదలను ఆర్థికవృద్ధి అంటారు. ఆరోగ్యవంతమైన వ్యక్తి ఎక్కువ కాలం నిరంతరాయంగా శ్రమను అందించగలరని మనకు తెలుసు ,ఆరోగ్యం కూడా ఆర్థిక అభివృద్ధి లో ఒక ముఖ్యమైన అంశం.అందువల్ల విద్య మరియు ఆరోగ్యం తో పాటు ఇతర అంశాలు అయినటువంటి ఉద్యోగ శిక్షణ , ఉద్యోగ మార్కెట్ సమాచారం మరియు వలసలు ఒక వ్యక్తి యొక్క ఆదాయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. చాలా దేశాలు వెనకబడి ఉండడానికి గల కారణం ప్రధానంగా ఆ దేశ ప్రజలలో నిరక్షరాస్యత లేదా తక్కువ స్థాయిలో విద్య ఉండటం. వారిలో ఎక్కువ మంది నైపుణ్యాలు లేనివారు లేదా శిక్షణ లేనివారు మరియు వారు సాధారణంగా అనారోగ్యం తో ఉంటారు.

మానవుల మెరుగైన ఉత్పాదకత లేదా మానవ మూలధనం కార్మిక ఉత్పాదకతను పెంచడానికి దోహదం చేయడం మాత్రమే కాకుండా నూతన ఆవిష్కరణలకు ప్రేరేపిస్తుంది మరియు కొత్త సాంకేతిక లను గ్రహించే సామర్థ్యాన్ని సృష్టిస్తుంది. సమాజంలో మార్పులు మరియు శాస్త్రీయ పురోగతిలను అర్థం చేసుకోవడానికి విద్య జ్ఞానాన్ని అందిస్తుంది. తద్వారా ఆవిష్కరణలు మరియు ఆవిష్కరణలను సులభతరం చేస్తుంది. అదే విధంగా విద్యావంతుడైన శ్రామిక శక్తికి నూతన సాంకేతికను అలవరచుకునేలా చేస్తుంది. మానవ మూలధనం మరియు ఆర్థిక వృద్ధి రెండు దిశలలో ప్రవహిస్తాయని నమ్మడానికి కారణాలు ఉన్నాయి. అంటే అధిక ఆదాయం స్థాయి మానవ మూలధనం యొక్క ఎక్కువ పెట్టుబడులకి దారి తీస్తుంది. అందువల్ల, అధిక మానవ మూలధనం అధిక ఆదాయానికి కారణమవుతుంది మరియు అధిక ఆదాయం స్థాయిలు ఎక్కువ పెట్టుబడులు మానవ మూలధనంలో పెట్టడానికి దారితీస్తాయి.భారతదేశం మానవ మూలధన పెట్టుబడుల ఆవశ్యకతను చాలా కాలం క్రితమే గుర్తించింది. ఏడవ పంచ వర్ష ప్రణాళిక ప్రకారం "ఏదైనా అభివృద్ధి వ్యూహంలో ముఖ్యంగా ఎక్కువ జనాభా ఉన్న దేశం లో మానవ వనరుల అభివృద్ధికి కీలక పాత్ర కేటాయించాల్సిన అవసరం ఉంది". ఎక్కువ జనాభా కలిగిన దేశం లో శిక్షణ పొందిన మరియు విద్యావంతులైన వారు ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడంలో మరియు కావలసిన దిశలో సామాజిక మార్పును తీసుకొస్తారు. ఈ విధంగా మానవ మూలధన పెట్టుబడి ఆర్థిక వృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వాస్తవమేమిటంటే భౌతిక పెట్టుబడిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి మానవ వనరుల పై ఆధారపడి ఉంటుంది భౌతిక మూలధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలంటే మానవ వనరులలో పెద్ద ఎత్తున పెట్టుబడి అవసరం.

## మానవ మూలధన నిర్మాణం యొక్క ప్రాముఖ్యత

మానవ మూలధన నిర్మాణం యొక్క ప్రాముఖ్యత /పాత్ర కింది అంశాల నుండి స్పష్టంగా తెలుస్తుంది

**1. భౌతిక మూలధనం యొక్క సమర్థవంతమైన ఉపయోగం:** భౌతిక మూలధనం యొక్క పెరుగుదల మరియు ఉత్పాదకత ప్రధానంగా మానవ మూలధన నిర్మాణంపై ఆధారపడి ఉంటుంది . భౌతిక మూలధనం యొక్క సమర్థవంతమైన ఉపయోగం మానవ వనరుల పై ఆధారపడి ఉంటుంది. ఒక ఆర్థిక వ్యవస్థలో మానవుల కృషి మరియు తెలివిగల పని వలన భౌతిక మూలధన సృష్టి జరుగుతుంది. ఎందుకంటే దీనికి సాంకేతిక వృత్తి మరియు పరిపాలన వ్యక్తులు అవసరం.అందువల్ల , మానవ నైపుణ్యం మరియు వారి ప్రయత్నాలు భౌతిక మూలధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం లో సహాయపడతాయి.

**2. ఉత్పాదకత మరియు జి.డి.పి లలో పెరుగుదల:** పరిజ్ఞానం మరియు నైపుణ్యం కలిగిన కార్మికుడు వనరులను బాగా ఉపయోగించుకోవడంతో మానవ మూలధన నిర్మాణం ఉత్పాదకత మరియు ఉత్పత్తిని పెంచుతుంది. ఉత్పాదకత మరియు నాణ్యమైన ఉత్పత్తి పెరుగుదల ప్రజల సాంకేతిక నైపుణ్యం మీద ఆధారపడి ఉంటుంది, ఇది విద్య, శిక్షణ మరియు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా మాత్రమే పొందవచ్చు. మానవ మూలధనంలో పెట్టుబడి వనరులు, సాంకేతికత మరియు ఉత్పత్తి నిర్వహణకు సంబంధించిన జ్ఞానాన్ని పెంచడానికి సహాయపడుతుంది మరియు కొత్త నైపుణ్యాలను రాబట్టడానికి సహాయపడుతుంది.

**3. ఆవిష్కరణలు, ఆవిష్కరణలు మరియు సాంకేతిక అభివృద్ధి:** మానవ మూలధన నిర్మాణం ఆవిష్కరణలను సృష్టిస్తుంది మరియు కొత్త సాంకేతికతలను గ్రహించే సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. సమాజంలో మార్పులు మరియు శాస్త్రీయ పురోగతులను అర్థం చేసుకోవడానికి విద్య జ్ఞానాన్ని అందిస్తుంది, ఇది ఆవిష్కరణలు మరియు ఆవిష్కరణలను సులభతరం చేస్తుంది. అదేవిధంగా, విద్యావంతులైన మరియు బాగా శిక్షణ పొందిన శ్రామిక శక్తి లభ్యత కొత్త సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా ఉంటుంది.

**4. వైఖరి యొక్క ఆధునీకరణ:** పరిజ్ఞానం, నైపుణ్యం మరియు శారీరకంగా ఆరోగ్యవంతులు సమాజంలో మార్పుకు శక్తివంతమైన దోహదకారులు. ఒక దేశం యొక్క ఆర్థిక అభివృద్ధి ప్రజల మనసు మరియు  అభివృద్ధి కొరకు తపించే వైఖరి మార్పుపై ఆధారపడి ఉంటుంది. మానవ మూలధనంలో పెట్టుబడి మానసిక దృక్పథాన్ని మార్చడంలో మరియు ఆర్థిక

**5. జీవన స్థాయి పెరుగుదల:** మానవ మూలధన పెట్టుబడి  వ్యక్తుల జీవన స్థాయిని పెంచుతుంది ఆరోగ్య సదుపాయాలు మరియు పోషకమైన ఆహారం లభ్యత ప్రజలు ఆరోగ్యకరమైన మరియు సుదీర్ఘ జీవితాన్ని గడపడానికి వీలు కల్పిస్తాయి. ఇది జీవన నాణ్యతను పెంచుతుంది.

**6. జీవిత నాణ్యతను మెరుగుపరుస్తుంది:** ప్రజల విద్య వైద్య స్థాయి మరియు నైపుణ్యము పై జీవన నాణ్యత ఆధారపడి ఉంటుంది.మానవ మూలధన నిర్మాణం ప్రజలను ఉత్పాదకత మరియు సృజనాత్మకంగా మార్చడమే కాక, ప్రజల జీవితాలను కూడా మారుస్తుంది.ప్రజలు అధిక ఆదాయాన్ని మరియు మరింత సంతృప్తికరమైన జీవితాన్ని ఆనందంగా గడపడం ప్రారంభిస్తారు.

**7. జనాభా పెరుగుదల నియంత్రణ:** ప్రజల ఆలోచనా విధానాన్ని ఆధునీకరించడంలో విద్య సహాయపడుతుంది ఇది వారి కుటుంబాల పరిమాణాన్ని పరిమితం చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాల్సిన అవసరాన్ని వారికి తెలియజేస్తుంది. ఎక్కువ మంది మహిళలు విద్యను పొందుతారు మరియు ఉపాధి కోకుంటారు, వారు చిన్న కుటుంబాలను ఇష్టపడతారు. నిరక్షరాస్యులైన కుటుంబాలతో పోల్చితే విద్యావంతులకు

చిన్న కుటుంబాలు ఉన్నాయని గమనించబడింది. కాబట్టి, జనాభా పెరుగుదల రేటును నియంత్రించడానికి విద్య యొక్క వ్యాప్తి అవసరం.

**సారాంశం**
మానవ మూలధనం అనేది అవకాశాలను విస్తృతం చేయడానికి, వారి సంపాదన సామర్థ్యాన్ని పెంచడానికి మరియు సమాజానికి మరియు దేశానికి విలువైన సహకారాన్ని అందించడానికి ఒక వ్యక్తి సంపాదించే నైపుణ్యాలు, జ్ఞానం మరియు నైపుణ్యాన్ని సూచిస్తుంది.భౌతిక మూలధనం అంటే ఉత్పత్తి యొక్క భాగం మరింత ఉత్పత్తికి ఉపయోగించబడుతుంది, ఇది మానవ మూలధనం ద్వారా సరిగ్గా ఉపయోగించబడుతుంది. మానవ మూలధనం మరింత ఉత్పత్తి కోసం భౌతిక మూలధనాన్ని ఉపయోగిస్తుంది. మానవ మూలధన నిర్మాణం అనేది కొంత కాలానికి అందుబాటులో ఉన్న మానవ మూలధనానికి అదనంగా చేర్చడాన్ని సూచిస్తుందిమానవ మూలధన నిర్మాణం మరియు మానవ అభివృద్ధి యొక్క ఆర్థిక మరియు సామాజిక ప్రయోజనాలు బాగా స్థిరపడ్డాయి.